గ్రామాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి

నిజాంసాగర్, అక్టోబరు 1: గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఎస్పీ సింధూశర్మ పోలీసులను ఆదేశించారు. నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఎస్పీ సింధూశర్మ తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాత్రివేళలో గ్రామాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీసులను ఆదేశించారు. గ్రామాల్లో దొంగతనాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని ఎస్పీ సూచించారు. సీసీ కెమెరాలను గ్రామాల్లో ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తనిఖీల్లో బాన్సువాడ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్ఐ సుధాకర్‌లు ఉన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలకు..

కసరత్తు!





- మార్చిలో ముగియనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ పదవి కాలం
- ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం
- నవంబరు 6 వరకు ఓటరు నమోదు చేసుకునేందుకు అవకాశం
- గత ఎన్నికల్లో 4,535 మంది పట్టభద్రులు, 504 ఉపాధ్యాయులు
- ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఆశావహులు
- ఇప్పటికే ప్రారంభమైన ప్రచారం
- ఓటరు నమోదుపై దృష్టి సారించిన ఆశావహులు

కామారెడ్డి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాలకు సంబంధిచిన పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓటరు నమోదుకు షెడ్యూల్ విడుదల చేసింది. దీంతో ఆయా జిల్లాల్లో ఓటరు నమోదుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసేందుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు. దీంతో కామారెడ్డి జిల్లాలో పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి నెలకొంటుంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న జీవన్‌రెడ్డి పదవీకాలం మార్చితో ముగియనుంది. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధమవుతోంది. తాజాగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఓటరు నమోదుకు షెడ్యూల్ జారీ చేసింది. డిగ్రీ ఉత్తీర్ణులైన వారు పట్టభద్రుల ఎమ్మెల్సీకి, స్కూల్ అసిస్టెంట్లు, ప్రైవేటు పాఠశాలలోని ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ లెక్చరర్లు టీచర్స్ ఎమ్మెల్సీలో ఓటు వేయటానికి అవకాశం ఉంటుంది.

ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభం

పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా రూపొందించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఓటరు నమోదుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇది వరకే ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రకటించారు. కామారెడ్డి జిల్లాలోని అన్ని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై ఓటరు షెడ్యూల్ ప్రతులను ప్రచురించారు. నవంబరు 6 వరకు ఓటరు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఓటుకు ఫారం-18, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ఫారం-19 ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇది వరకు ఓటు నమోదు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే.

గతంలో ఓటు వేసిన 4,535 మంది పట్టభద్రులు, 504 ఉపాధ్యాయులు

2019లో జరిగిన పట్టభద్రుల, టీచ్చర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా నుంచి 4,535 మంది పట్టభద్రులు, 504 ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఇది వరకు ఓటు నమోదు చేసుకున్నవారు మళ్లీ దర ఖాస్తు చేసుకోవాల్సిందేనని ప్రకటించింది. దీంతో ఈసారి ఓటరు సంఖ్య పెరిగే అవకశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఏ విభాగంలోనైనా డిగ్రీ పూర్తి చేసిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవటానికి వీలుంటుంది. కాగా ఎన్నికల బరిలో నిలువడనికి ఆసక్తి చూపుతున్న నేతలంతా ఓటరు నమోదుపై దృష్టి సారించారు. జిల్లాల వారిగా పట్టభద్రులను ఓటర్లుగా చేర్పించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపుతున్నారు.

పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఆశావహులు

ఉమ్మడి నాలుగు జిల్లాలకు సంబంధించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు చాలా మంది ఆశావహులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల బరిలో నిల్వాలని ఆసక్తితో ఉన్న ఆయా జిల్లాలకు చెందిన రాజకీయ నాయకులు, విద్యావేత్తలు విద్యా సంస్థల యజమానులు, వ్యాపారవేత్తలు, ఇతరులు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే రాజకీయ పార్టీల మద్దతుతో బరిలో దిగడానికి పలువురు నేతలు ప్రయత్నిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ, బీఆర్ఎస్ మద్దతుతో బరిలో దిగేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి సిటింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మరోసారి పోటీ చేస్తారా లేదా అనేదానిపై అంతటా చర్చ జరుగుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నాలుగు జిల్లాల పరిధిలో బీజేపీకి మంచి ఓట్లు రావటంతో ఆ పార్టీ నుంచి పోటీ చేసేందుకు పలువురు నేతలు అసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీకి సైతం ఈ నాలుగు జిల్లాల్లో బలమైన క్యాడర్ ఉండటంతో ఆ పార్టీ నుంచి పోటీ చేసేందుకు పలువురు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి
- ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోని రెండు ప్రాంతాల్లో పైలట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు
- అక్టోబరు 3 నుంచి 8 వరకు సర్వే
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలి



వీడియా కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

కామారెడ్డి, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర అధికారులతో కలిసి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర వంటి ఐదు రాష్ట్రాల్లో పర్యటించి ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని అన్నారు. ప్రతీ నియోజకవర్గం నుంచి రెండు గ్రామ పంచాయతీలు లేదా ఒక డివిజన్‌ను పైలట్‌గా తీసుకుని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని అన్నారు. అక్టోబరు 3న ఈ డిజిటల్ ఫ్యామిలీ కార్డు కార్యక్రమాన్ని ప్రారంబిస్తారని అక్టోబరు 8 నాటికి పైలట్‌మోడ్‌లో వచ్చిన సమస్యలను నివేదిక అందించాలన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతీ కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందన్నారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతీ జిల్లాకు నిపుణులను కేటాయిస్తామన్నారు. ఎల్ఆర్ఎస్ 2020 సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని ప్రభుత్వం పాలసీపరమైనా నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని ఇప్పటికీ దరఖాస్తులు డిస్పోస్ చేయడానికి గల కారణాలను తెలియజేయాలని అన్నారు. జీహెచ్ఎంసీ కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు దసరా కంటే ముందు అబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యంగా మార్చి జనవరి నుంచి రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. అనంతరం కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టే కుటుంబ సర్వే కోసం అవసరమైన టీంలను డివిజన్‌ల వారీగా నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవో ప్రభాకర్, డీపీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించాలి

- గాంధీ జయంతి సందర్భంగా సేవా పక్షోత్సవాలు
- తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం
- కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషీ



కామారెడ్డి బస్టాండ్‌లో చెత్తను ఊడుస్తున్న కేంద్ర మంత్రి

కామారెడ్డి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ ఉద్దేశ్యం నాయకులు రోడ్లు ఊడ్చడం కాదు ప్రజలకు అవగాహన కల్పించడమని, ప్రజలు ఎక్కడా పడితే అక్కడ చెత్త వేయకుండా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన చెత్తబుట్టల్లో వేస్తే ఎవరికీ ఇబ్బంది కలుగదని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషీ అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని బస్టాండ్ ఆవరణను, రోడ్లను ఊడ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల సాధన కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆ మహనీయుడి జయంతి సందర్భంగా పక్షోత్సవం పేరిట సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రాజారెడ్డి కల్యాణ మండపంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం అయ్యిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు, పార్లమెంట్ ఎన్నికల్లో 8 మంది ఎంపీలు గెలువడమే దీనికి నిదర్శనమన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు చురుగ్గా పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు అరుణతారా, మాజీ ఎంపీ బీబీ పాటిల్, నాయకులు మురళీధర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోయా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మద్దతు ధరకు కొనుగోలు
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 16 కేంద్రాల ఏర్పాటు
- మద్దతు ధరకు తక్కువకు కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్న వ్యాపారులు



మద్నూర్‌లో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రం

నిజామాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సోయా రైతులకు మద్దతు కల్పించేందుకు మార్క్‌ఫెడ్ కొనుగోళ్లను చేపట్టింది. సోయా విస్తీర్ణం ఎక్కువగా ఉండటంతో రైతులకు ధర వచ్చేందుకు 15 కేంద్రాల్లో కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లను చేసింది. సోయా పంట చేతికి వస్తుండటంతో బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు మద్దతు ధరకంటే తక్కువ కొనుగోలు చేస్తుండటంతో మార్క్‌ఫెడ్ రంగంలోకి దిగింది. రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా పరిధిలో రైతులు పంట వేసిన ప్రాంతాల్లో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. మార్క్‌ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తుండటంతో వ్యాపారులు కూడా ఎక్కువ మొత్తంలో ధర పెట్టి కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.


ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో లక్షా 55 వేల ఎకరాల్లో పంట సాగు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో ఈ ఏడాది వానాకాలంలో లక్షా 55వేల ఎకరాల్లో సోయా పంటను సాగు చేశారు. నిజామాబాద్ జిల్లా పరిధిలో 63 వేల ఎకరాల్లో సోయా పంటను సాగు చేయగా, కామారెడ్డి జిల్లా పరిధిలో 92 వేల ఎకరాల్లో వేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలో గడిచిన పది రోజులుగా సోయా పంటను రైతులు కోస్తున్నారు. పంట చేతికి వస్తుండటంతో సోయాను కోసిన వెంటనే అమ్మకాలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని మద్నూర్, జుక్కల్, పెద్దకొడప్‌గల్, పిట్లం, బిచ్కుంద, గాంధారి, సదాశివనగర్, ఎల్లారెడ్డి, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, వేల్పూర్, బోధన్, కోటగిరి, రేంజల్ మండలాల పరిధిలో ఈ పంటను ఎక్కువగా సాగు చేశారు. గత ఏడాదితో పోలిస్తే నిజామాబాద్ జిల్లాలో సోయాపంట విస్తీర్ణం తగ్గగా కామారెడ్డి జిల్లా పరిధిలో ఈ పంట విస్తీర్ణం బాగా పెరిగింది. నిజామాబాద్ జిల్లాలో సోయా పంటను తగ్గించి రైతులు మొక్కజొన్నను ఎక్కువగా సాగు చేశారు. కామారెడ్డి జిల్లా పరిధిలో మొక్కజొన్నను తగ్గించిన రైతులు సోయావైపు మొగ్గు చూపారు. ఈ యేడు పండిన వర్షాలు సోయాపంటకు అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం పంట చేతికి వస్తోంది. భారీ వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో కొంతమేర దెబ్బతిన్న మెజార్టీ గ్రామాల పరిధిలో సోయా పంట దిగుబడి ఎక్కువగా వస్తోంది. పెట్టుబడి తక్కువగా ఉండటం వల్ల సోయా సాగుకు ఎక్కువ మంది రైతులు మొగ్గు చూపారు. కాలువలు, నీటి పారుదల వ్యవస్థలు లేని గ్రామాల పరిధిలో ఈ పంటను ఎక్కువగా సాగు చేశారు.

మద్దతు ధరకు తక్కువకు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

పంట పూర్తికావడం ప్రస్తుతం చేతికి వస్తుండటంతో రైతులు ఎక్కువ మొత్తంలో ఈ సోయా పంటను అమ్మకాలు చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో రైతులు చేతికొచ్చిన సోయా పంటను అమ్ముతున్నారు. కేంద్ర ప్రభుత్వం సోయా పంటకు మద్దతు ధర రూ.4,890లుగా నిర్ణయించింది. పంట చేతికి వస్తుండటంతో రైతులు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు తీసుకువస్తున్నారు. కొంత మంది రైతులు గ్రామాల పరిధిలోనే అమ్మకాలు చేస్తున్నారు. వ్యాపారులు ఎక్కువ మొత్తంలో ఈ సోయాను కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మించి వారు కొనుగోలు చేయడం లేదు. మద్దతు ధరకన్న రెండు నుంచి మూడు వందల వరకు ధర తగ్గిస్తూ కొనుగోలు చేస్తున్నారు. ఈ యేడు పంట విస్తీర్ణం ఉమ్మడి జిల్లా పరిధిలో పెరగడంతో ప్రభుత్వం కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలను ఇచ్చింది. మార్క్‌ఫెడ్ అధికారులు ప్రభుత్వ ఆదేశాలతో నిజామాబాద్ జిల్లాలో 9 కేంద్రాలు, కామారెడ్డి జిల్లాలో 7 కేంద్రాలను కొనుగోలు కోసం ఏర్పాటు చేశారు. నిజామాబాద్‌లోని వేల్పూర్ మండలం పరిధిలో మార్క్‌ఫెడ్ ఛైర్మన్ మార గంగారెడ్డి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. నిజామాబాద్ జిల్లా పరిధిలో వేల్పూర్, కమ్మర్‌పల్లి, బోధన్, కల్లుర్కి, సాలూరా, హున్సా, నిజామాబాద్, ఆర్మూర్ పరిధిలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా పరిధిలో మద్నూర్, జుక్కల్, పిట్లం, ఎల్లారెడ్డి, గాంధారి, సదాశివనగర్, పెద్దకొడప్‌గల్ కేంద్రాల్లో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. వ్యాపారులు ధర తగ్గించి కొనుగోలు చేయకుండా చూసేందుకు ముందస్తుగానే ఈ కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. అక్కడ ఉన్న మార్కెట్ యార్డులతో పాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసి మార్క్‌ఫెడ్ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేపడుతున్నారు. సోయా కొనుగోలు చేయడంతో పాటు రైతులు అమ్మిన మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో సోయా ఎక్కువ మొత్తంలో సాగు చేయడం వల్ల ఆ ప్రాంతం వాసులే ఎక్కువగా వచ్చి కొనుగోలు చేస్తున్నారు. మహారాష్ట్ర సరిహద్దుల వెంబడి ఉన్న గ్రామాలకు వ్యాపారులు వచ్చి రైతులతో మాట్లాడుతున్నారు. పంట కోయగానే వెంటనే కొనుగోలు చేస్తున్నారు. రైతుల చేనుల నుంచే ఈ సోయాను కొనుగోలు చేసి తమ ప్రాంతాలకు తరలిస్తున్నారు. సోయా పంట ఈ ఏడాది బాగుండటం దిగుబడి కూడా వస్తుండటం ఇతర ప్రాంతాల్లో పంట విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వ్యాపారులు కూడా కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. మార్క్‌ఫెడ్ ముందస్తుగా కేంద్రాలను ఏర్పాటు చేస్తే వ్యాపారులు కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని మార్క్‌ఫెడ్ ఛైర్మన్ మార గంగారెడ్డి తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో సోయా పండించిన అన్ని జిల్లాల పరిధిలో కేంద్రాలను ఏర్పాటు చేసి ఈ కొనుగోలును చేపడుతున్నామని ఆయన తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పిస్తామని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 16 మార్క్‌ఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా మేనేజర్ రంజిత్ రెడ్డి తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేస్తామని ఆయన తెలిపారు. మార్కెట్ యార్డులతో పాటు ఇతర ప్రాంతాల్లో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా నిబంధనల మేరకు సోయాలను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన కోరారు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10
జివిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
విశ్వనాథ్ సత్య - కూకట్‌పల్లి 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీమాక్స్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీమాక్స్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

హిందీ వర్షన్

MASS JATHARA



వరంగల్ | నిజామాబాద్ | ఖమ్మం | కరీంనగర్ | మహబూబ్‌నగర్ | మెదక్ | ఆదిలాబాద్ | రంగారెడ్డి | నల్గొండ | రాయచూర్

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి (150/- 100/- 50/-) 11.15,2.30,6.15,9.30	స్వప్న - కాటెదాన్ 2.00,9.00
వెంకటరమణ/వరాశాల - కాచిగూడ (150-100/-50/-) 3.00pm	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ (150/- 100/-) 11.15,6.15	భుజంగ 70 - జీడిమెట్ల (150/- 100/-) 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ (150/- 100/- 50/-) 11.00,2.00,6.00,9.00
తారక రామ 70 - ఇసిఐఎల్ (150/- 75/-) 11.00,2.00,6.00,9.00	లక్ష్మి క.మం - అల్వాల్ (150/- 100/- 70/-) 11.00,2.00,6.00,9.00
సినీ పోలిస్ - ఖైరతాబాద్ (235/- 175/- 150/- 50/-) 2.45pm	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.20,10.25 తమిళ్: 1.15,7.10
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.25,12.50,3.00,7.10,10.25 తమిళ్: 3.50pm
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 9.50,1.20,3.30,7.10,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,12.10,3.50,7.30,11.10 తమిళ్: 7.20pm
జివిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,11.15,3.00,6.45,10.30 తమిళ్: 7.05pm
విశ్వనాథ్ సత్య - కవాడిగూడ 10.40,11.15,3.00,6.45,10.30
అశోక మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ 10.50,2.30,3.40,6.15,10.00
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.40,11.20 తమిళ్: 7.05pm
సినీమాక్స్ - బాలానగర్ 10.10,12.30,7.30,11.00
సినీమాక్స్ - చందానగర్ 10.00,12.30,7.30,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.50,1.10,7.30,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.50,1.10,7.30,11.00

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | జివిఎస్ఎమ్ - మదీనగూడ | సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | విశ్వనాథ్ సత్య - కవాడిగూడ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ | బిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | మంజీరా మాల్ - కూకట్‌పల్లి | ముక్తా ఎ2 - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రా మాల్ - అత్తాపూర్ | స్కై మాల్ - సనత్‌నగర్
ప్రిస్టీజ్ మాల్ - గచ్చిబౌలి | సుధా - శాలిబండ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | ప్లాజా - చింతల్

BGM STUDIO RELEASE

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

ఈనెల 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన



ఎత్తొండలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

కోటగిరి,అక్టోబరు 1: ఉమ్మడి మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరి తగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లోని ఎత్తొండ, యాద్గార్‌పూర్, దోమలెడ్గి, సోంపూర్ గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మంగళవారం ఎంపీడీవో పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో ఎలక్ట్రిసి, ఫ్లోరింగ్, టాయిలెట్స్ నిర్మాణం, నీటి వసతి పనులను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో 90శాతానికి పైగా పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. మిగిలిన పాఠశాలల్లోనూ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీవో చందర్, ఏఈ నివర్తి తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక



రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు1: రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లను మంగళవారం ఆర్మూర్‌లోని గురుకుల బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పరిధిలో సీనియర్ మెన్ అండ్ ఉమెన్ హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన క్రీడాకారులను ప్రాబబుల్స్ జట్టుకు ఎంపిక చేసినట్టు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగామోహన్‌చక్రు, ప్రధానకార్యదర్శి పింజ సురేందర్ తెలిపారు. ఎంపిక చేసిన క్రీడాకారుల నుంచి తుది జట్టును ఎంపిక చేస్తామని వారు ఈనెల 9నుంచి రంగారెడ్డి జిల్లాలో జరగనున్న 53వ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ మెన్‌అండ్ ఉమెన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కోశాధికారి గరడి రాజేష్, పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్, వ్యాయమ ఉపాధ్యాయులు రాజేందర్, సంజీవ్, బాగ్య, అనుష, తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



భీమ్‌గల్‌లో సభ్యత్వ నమోదు చేయిస్తున్న బీజేపీ నాయకులు

భీమ్‌గల్, అక్టోబరు1: జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు సతీష్‌రెడ్డి పిలుపు మేరకు బీజేవైఎం భీమ్‌గల్ మండల అధ్యక్షుడు కొట్టాల అశోక్, పట్టణ అధ్యక్షుడు పతాని ప్రవీన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి యువత తప్పకుండా రాజకీయాల్లోకి రావాలి, రాణించాలి అనే ఆలోచనను విద్యార్థులకు తెలియజేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకు విద్యార్థులు సహకరించినట్టు అశోక్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి సోమ నవతేజ్, నరసింహ, రాజేష్, బన్ను, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి సన్మానం



ప్రశాంత్‌రెడ్డిని సన్మానిస్తున్న పీఆర్టీయూ నూతన కార్యవర్గ సభ్యులు

వేల్పూర్, అక్టోబరు1: వేల్పూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం పీఆర్టీయూ వేల్పూర్ మండల నూతన కార్యవర్గ సభ్యులు, నాయకులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన రేణుకను, పీఆర్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే పరిచయం చేశారు. వేల్పూర్, లక్కోర పాఠశాలల్లో నూతన గదుల నిర్మాణం గురించి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దేవనందం, నర్సింహరావు, మండల విద్యాధికారి రేణుక, పీఆర్‌టీయు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు హరిచరణ్, కాంతయ్య, దేవరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, రవీంధర్, జిల్లా కార్యదర్శి నంబి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాజన్న, పీఆర్‌టీయు నాయకులు రాజేందర్, శైలజ, అంజలి, రాకేష్, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

డివైడర్లు తొలగించాలని వ్యాపారుల నిరసన

● పోలీసులతో వాగ్వాదం ● తొలగించిన ట్రాఫిక్ పోలీసులు



నగరంలో నిరసన తెలుపుతున్న వ్యాపారులు

ఖిల్లా, అక్టోబరు 1:నగరంలోని కుమార్‌గల్లీ వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసులు డివైడర్లను ఏర్పాటు చేశారు. డివైడర్లు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు కుమార్‌గల్లీ వద్దకు రావడం లేదని తమ వ్యాపారాలు తగ్గిపోతాయని ఆందోళన చెందిన వ్యాపారులు నిరసన ప్రదర్శనకు దిగారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. డివైడర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిబ్బంది మాట్లాడుతూ కుమార్‌గల్లీ చాల చిన్నదిగా ఉందని, అందులో వాహనాలు వెళ్లడానికి తీవ్రం ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని చెప్పిన వినకుండా ఆందోళనకు దిగారు. చివరకు ట్రాఫిక్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన డివైడర్లను తొలగించారు. దీంతో వ్యాపారులు శాంతించారు.

నర్సింగాపూర్‌లో ప్రత్యేక గాంధీ జయంతి

డిచ్‌పల్లి, అక్టోబరు 1: నేడు గాంధీ జయంతిని నర్సింగపూర్ గ్రామంలో ప్రత్యేకతతో నిర్వహిస్తారు. గ్రామస్థులంత ఐక్యంగా పండుగల జరుపుకుంటారు. గ్రామంలో మామిడి తోరణాలు కట్టి సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తుంటారు. ప్రతీ ఒక్కరు ఒక పూట భోజనం చేసి నిష్ఠగా ఉండి గాంధీని పూజిస్తారు. ఈ గాంధీ జయంతి వేడుకలను చూడటానికి చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు నర్సింగపూర్ కి వస్తుంటారు.

జక్రాన్‌పల్లి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

జక్రాన్‌పల్లి, అక్టోబరు1:మండలంలోని అన్ని గ్రామాల్లో గల పాఠశాలల్లో మంగళవారం బతుకమ్మ సంబరాలను విద్యార్థినిలు, ఉపాధ్యాయునీలు ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు తెలంగాణపాటలపై నృత్యాలు చేస్తూ ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు.ఈకార్యక్రమంలో ఎంఈవో,హెచ్‌ఎంలు,విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు : బోధన్ ఎమ్మెల్యే



ఆరబెట్టిన సోయాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

బోధన్‌రూరల్,అక్టోబరు 1: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారులకు విక్రయించి మోసపోవద్దని, త్వరలోనే వరి, సోయా కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాలూర మండలంలోని హున్స, మందర్నా, ఖాజాపూర్ తదితర గ్రామాలలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా సోయాబీన్ పంటలను పరిశీలించారు. సోయా పంట దిగుబడి వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దళారులకు విక్రయించడం వల్ల తూకంతో పాటు డబ్బుల చెల్లింపులో మోసం జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సోయా కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజీద్ హుస్సేన్,పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, మందర్నా రవి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వై.నరేందర్ రెడ్డి, అల్లె జనార్ధన్, అల్లె రమేష్, అంకు దామోదర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, ఖాజాపూర్ అశోక్, ఎక్స్ ఎంపీటీసీ గంగారాం, శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

వేల్పూర్ రైతు వేదిక వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఏఈవోలు

వేల్పూర్, అక్టోబరు1: రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించలేమని దాని వల్ల తాము చాలా ఇబ్బందులకు గురవుతామని ఏఈవోలు మంగళవారం వేల్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సర్వే చేయాలని ప్రభుత్వం తమపై ఒత్తిడి తెస్తున్నందుకు తమ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఒక వ్యక్తి డిజిటల్ సర్వే చేయడానికి 15నెలలు పడుతుందని, కావున రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం అర్థం చేసుకొని దేశంలో ఈ సర్వేపై వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను తెలంగాణ రాష్ట్రంలో కూడా అనుసరించాలని వారు డిమాండ్ చేశారు. తమ వ్యవసాయ శాఖపరమైన పనులే చాలా ఉన్నాయని, ఈ తరుణంలో డిజిటల్ సర్వేను తమను చేయడం సరికాదని అన్నారు. క్రాప్‌లోన్, పంట రుణాలకు మాఫీ రాని వారి కుటుంబసభ్యుల నిర్ధారణ, క్షేత్రస్థాయిలో వరి పంటకు వివిధ తెగుళ్లు, పురుగులు ఆశిస్తున్న క్షేత్రాలను పరిశీలిస్తూ రైతులకు సూచనలు ఇవ్వడం వంటి పనులతో పాటు పీఎం కిషన్‌లో ఈకేవైఎస్, ఎన్‌పీసీఐ మ్యాపింగ్, వివిధ పంటల కోత ప్రయోగాలు, రైతు బీమా వంటి రోజువారి పనులు చేస్తున్న తమను అర్థం చేసుకొని డిజిటల్ సర్వేను అప్పజెప్పవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారుల జిల్లా అధ్యక్షుడు ఎం.బాస్కర్‌నాయక్, మండల విస్తీర్ణాధికారులు తిరుమల, స్నేహశ్రీ, ప్రశాంత్, షబ్బీర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు మిసిమి విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

కమ్మర్‌పల్లి అక్టోబరు 1:ఆర్మూర్ మండలంలోలని గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన హ్యాండ్‌బాల్ సెలక్షన్ ఇవెంట్‌లో సమాన క్రీడా ప్రతిభను ప్రదర్శించిన కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ఎంపిక అయినట్టు పాఠశాల కరస్పాండెంట్ బాలి రవీందర్, వ్యాయమ ఉపాధ్యాయులు దుర్గం సంజీవ్, హెచ్ ఎం కృష్ణ చైతన్య తెలిపారు. ఈ క్రీడల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు జయశ్రీ, శాలిని, కౌలస్య, నేహ, రవిచరణ్ లు ఉత్తమ క్రీడాప్రతిభను కనబర్చి ఈ నెల 9, 10, 11 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే 53వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘వ్యవసాయ అధికారిపై చర్యలు తీసుకోవాలి’

రెంజల్,అక్టోబరు 1: మండలంలో పెస్టిసైడ్ డీలర్లపై కక్షసాధింపు దోరణిగా వ్యవహరిస్తున్న మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని మండల పెస్టిసైడ్ డీలర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి అమర్ బేగ్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న 14పెస్టిసైడ్ డీలర్లపై మండల వ్యవసాయ అధికారి కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తూ డీలర్లపై తప్పుడు ఆరోపణలు చేస్తూ డబ్బులు వసూలు చేశాడని, ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తూ బెదిరించే వాడని, మండలంలో వ్యవసాయ అధికారి ఆగడాలు మీతిమీరిపోవడంతో సమావేశం ఏర్పాటు చేసి విలేకరులకు చెప్పడం జరిగిందన్నారు. తనిఖీల పేరుతో వచ్చి నోటీసులు ఇస్తానని బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడని, అడిగిన డబ్బులు ఇవ్వకపోతే బెదిరింపులకు పాల్పడి నోటీసులు అందించే వాడని రోజురోజుకు అధికారి ఆగడాలు ఎక్కువ కావడంతో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ అధికారికి లక్ష్మీకాంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. తక్షణమే వ్యవసాయ అధికారిని బదిలీ చేసి పెస్టిసైడ్ డీలర్లను ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో పెస్టిసైడ్ డీలర్ల అసోసియేషన్ నాయకులు శివకుమార్, మోహన్ రెడ్డి, రమేష్, నాగరాజు, ఇమ్రాన్, ఆరిఫోద్దీన్ తదితరులున్నారు.

ముగిసిన నీటి సహాయకుల శిక్షణా తరగతులు

రెంజల్,అక్టోబరు 1: మండల పరిషత్ కార్యాలయంలో గత నాలుగు రోజుల నుండి రెంజల్, ఎడపల్లి మండలాలకు సంబంధించి గ్రామ మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు మంగళవారంతో ముగియడంతో ముఖ్య అతిథిగా హాజరైన మిషన్ భగీరథ ఎస్ఈ రాజేంద్ర కుమార్ నీటి సహాయకులకు గ్రామాలలో పాటించాల్సిన సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు గ్రామంలోని నీటి సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందని, నీటి సహాయకులు గ్రామంలో ఉన్న నీటి సమస్యలతో పాటు ప్రజలకు అందించే తాగునీరులో కావాల్సిన మోతాదులో బ్లీచింగ్ పౌడర్‌తో పాటు నీటి పరీక్షలను నిర్వహించి ఎప్పటికప్పుడు నివేదికను అందించి స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతోనే శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం నాలుగు రోజులు శిక్షణ ముగించుకున్న నీటి సహాయకులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ డీఈ మున్నీనాయక్, ఏఈ గబ్బర్ సింగ్, సూపరిండెంట్ శ్రీనివాస్, ఎంపీవో రఫీ, తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు రూ.4016 జీవనభృతి ఇవ్వాలి

ఆర్మూర్‌రూరల్, అక్టోబరు1: బీడీకార్మికులకు రూ.4016జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆలూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ ఐఎఫ్ టీయూ ఆధ్వర్యంలో బీడీకార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఐఎఫ్‌టీ యూ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. బీడీ కార్మికులకు రూ.4016 జీవనభృతి ఇస్తానని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం ఆలూర్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీ యు నాయకులు నజీర్, శ్రీనివాస్; మనోజ్, శ్రీలత, జ్యోతి, కావేరీ, రోజా, రవళి పాల్గొన్నారు.

తడపాకల్ పాఠశాలకు క్రీడా సామగ్రి, డెస్కుల వితరణ

ఏర్గట్ల, అక్టోబరు 1 : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వసంత టూల్స్ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ పారిశ్రామిక వేత్త విద్యాదాత ఎనుగు దయానంద్ రెడ్డి 50 వేల విలువ చేసే క్రీడా సామాగ్రి వాలీబాల్స్ నెట్స్, ఖోఖో పోల్స్ క్రీడా దుస్తువులతో పాటు 60 డెస్కులను లక్ష రూపాయలతో అందిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావిద్ తెలిపారు. అట్టి సామాగ్రిని విద్యార్థులకు అందజేనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆసుపత్రి తనిఖీ

ముప్కాల్, అక్టోబరు 1: బాల్కొండ మండలం కిసాన్‌నగర్ గ్రామంలో హెల్త్ సెంటర్‌ను మంగళవారం డీఎంఅండ్‌హెచ్‌వో రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని స్టాక్ రిజిష్టర్‌లను, ఆసుపత్రిలో మందులను వైద్యులను అడిగితెలుసుకున్నారు. వాతావరణం లో వస్తున్న మార్పులతో వస్తున్న విషజ్వరాలపై రాకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, సూపర్‌వైజర్ మరియా, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

వృద్ధులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

● కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

కామారెడ్డి(ఆంధ్రజ్యోతి), అక్టోబరు 1: వృద్ధులు ఆరోగ్యంగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాకేంద్రంలోని వయోవృద్ధుల ఫోరం భవనంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. వృద్ధులు ఆరోగ్యవంతంగా ఉండాలని, తరుచూ వైద్య పరిక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వారంరోజుల పాటు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా సంక్షేమ అధికారి బాబయ్య మాట్లాడుతూ వృద్ధులను వారి కుటుంబసభ్యులు చిన్నపిల్లలుగా చూసుకోవాలని, ఎల్లప్పుడూ ఆప్యాయంగా పలంకరించాలన్నారు. అనంతరం వృద్ధులను సన్మానించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వృుద్ధల సంక్షేమ ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు1: మున్సిపల్ పరిధిలోని కేజీబీవీ పాఠశాల క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు అబినందించారు. గత నెల 28న జిల్లా కేంద్రంలోని నాగారం స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో క్రీడాకారులు బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారని, అండర్ 14 విభాగంలో బ్యాక్‌త్రోలో ప్రథమ, లాంగ్‌జంప్‌లో ద్వితీయ, రన్నింగ్‌లో ద్వితీ య, జెవిలింగ్ త్రోలో తృతీయస్థానం, అండర్ 16విభాగంలో రన్నింగ్‌లో తృతీయస్థానం, అండర్ 18విభాగంలో లాంగ్‌జంప్ తృతీయస్థానం బహుమతులు సాధించడంతో విద్యార్థులను, పీఈటీ వీణను కేజీబీవీ ఇన్‌చార్జీ కె.నవనీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలి

ముప్కాల్;అక్టోబరు 1: విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోని భవిష్యత్‌లో బంగారుబాట వేసుకోవాలని డీఐఈవో రవి కుమార్ అన్నారు. మంగళవారం బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన ప్రెషర్స్ పార్టీలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివినట్లయితే ఉన్నత లక్ష్యం చేరుకుంటారని, చెడు వ్యాసనాలకు బానిస కాకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

‘మంత్రి పర్యటనలో ప్రోటోకాల్ ఉల్లంఘన’

మోర్తాడ్, అక్టోబరు 1: బాల్కొండ నియోజకవర్గ పర్యటన సందర్భంగా జిల్లా ఇన్‌చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రోటోకాల్ నిబంధనను ఉల్లంఘించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా డీసీసీబీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేల హక్కులను కాంగ్రెస్ పార్టీ మంత్రులు కాల రాస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతిస్తుం దని ఆరోపించారు. బాల్కొండ నియోజకవర్గంలో శంకుస్థాపనలు, ప్రారంభో త్సవంలో ఎమ్మెల్యే లేకుండా కార్యక్రమాలను నిర్వహించారని, అధికార పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట ప్రభుత్వం విపక్ష ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగి స్తుందని అన్నా రు. 30న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి సంవత్సరీకం ఉందని, మరో రోజు కార్యక్రమాలు పెట్టుకోవాలని తెలిపిన కాంగ్రెస్ నాయకులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే సొంత ఊరు అయిన వేల్పూర్‌లో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని, ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వలేదని ఆరోపించారు. ఈ సమావేశంలో మాజీజడ్పీటీసీ బద్దం రవి, సొసైటీ చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి, భోగ ఆనంద్, మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు చోరీ

మెండోర, అక్టోబరు 1: మెండోర మండలం దూదిగాం గ్రామంలో సీఏస్ పాఠశాలకు తమ కుమారుడిని తీసుకువచ్చేందుకు నిర్మల్ జిల్లా గొల్లపేట గ్రామానికి సంద స్వప్న మెడలో నుంచి రెండు తులాల పుస్తెల తడును దుండగులు దొంగిలించినట్లు ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం స్వప్న కుమారుడు సీఎస్ఐ పాఠశాలలో ఏడవ తరగతి చదువు తుండగా దసరా సెలవుల కోసం నిర్మల్ జిల్లా గొల్లపేట్ గ్రామానికి చెందిన సం ద స్వప్న పాఠశాలకు వెళ్లి కుమారుడిని తీసుకొని వెళ్తుండగా దూదిగాం 44వ జాతీయరహదారి బిడ్జి కిందకు రాగానే ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ద్వి చక్ర వాహనంపై వచ్చి మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు పుస్తె ల తాడును తెంచుకొని ఆర్మూర్ వైపు వెళ్లినట్టు ఎస్సై తెలిపారు.

ఏసీపీని కలిసిన బీజేపీ నాయకులు



ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్‌టౌన్, అక్టోబరు1: పట్టణంలోని ఏసీపీకార్యాలయంలో ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డిని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతన ఏసీపీగా వెంకటేశ్వర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో బీజేపీ నాయకులు ఆయనను శాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పుప్పాల శివరాజ్, జిల్లా అధికార ప్రతినిధులు కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, ఆరే రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పని చేసే ప్రతీ ఒక్కరికి గుర్తింపు: సునీల్



సునీల్ కుమార్‌కు నాగలిని అందజేస్తున్న దోంచంద నాయకులు

ఏర్గట్ల, అక్టోబరు 1: కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతీ కార్య కర్తకు నాయకులకు గుర్తింపు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని దోంచంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు ఎస్‌డీ ఎఫ్ ద్వారా మంజూరీ అయిన నిధుల కాపీని అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన కొరిపెల్లి లింగారెడ్డి కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియమించినందుకు సునీల్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సోమదేవరెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రవిరెడ్డి, బద్దం లింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో పోగొట్టుకున్న సొత్తు రికవరీ

ముప్కాల్, అక్టోబరు1:ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓవ్యక్తి ఆన్‌లైన్‌లో పోగొట్టుకున్న రూ.లక్ష14వేల 998లను రికవరీ చేసి బాధితుడికి ఇప్పించినట్టు ఎస్సై రజనీ కాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇన్‌స్ట్రాగ్రాం వచ్చిన మెసెజ్‌కు స్పందించి ఒక ఆర్మీజవాన్ పదవీ విరమణ చేసిన సందర్భంగా వస్తువులను తక్కువ ధరకే అమ్మనున్నట్లు కావాల్సిన వారు నానెంబర్‌కు పెటడంతో అతనితో మాట్లాడి రూ.లక్ష 14వేల 998లు నగదు బదిలీ చేసిన తర్వాత తనకు అనుమానం వచ్చి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించగా సాగర్ కానిస్టేబుల్ 1930కు కాల్ చేసి సైబర్ క్రైంకు సమాచారం ఇచ్చి అకౌంట్‌ను సీజ్ చేయడంతో ఫే అకౌంట్‌గా గుర్తించి అమౌంట్‌ను రికవరీ చేసినట్టు తెలిపారు. దీనికి ముఖ్యపాత్ర వహించిన కానిస్టేబుల్ సాగర్‌ను ఎస్సై రజనీకాంత్ అభినందించారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్, రిమాండ్



నిందితుడి వద్ద స్వాధీనం చేసుకున్న బంగారం

కామారెడ్డి(ఆంధ్రజ్యోతి),అక్టోబరు 1: బిచ్కుంద మండల పరిదిలో రెండు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మరణించి కాశవ్వ హత్య కేసులో నిందితుడు గుడిలింగం పండరీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మోహన్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలకేంద్రానికి చెందిన పండరి అనే యువకుడు వ్యసనాలకు బానిసై జల్సాల కోసం డబ్బులు అవ సరమై హత్యకు గురైనా కాశవ్వ ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించి వెళ్లి రోకలిబండతో తలపైబాది మెడలోని గుండ్లు, చెవి, బంగారు నగలను దొంగిలించినట్లు వివరించారు. ఉదయం సలీందాబా వద్ద నిందితుడు ఉన్నట్లు సమాచారం మేరకు వెళ్లి అతడిని పట్టుకుని అతడి వద్ద ఉన్నబంగారాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు.

రెండు కల్లు డిపోలకు తాళం



కల్లు డిపోలకు తాళం వేస్తున్న ఎక్సైజ్ అధికారులు

సుభాష్‌నగర్, అక్టోబర్ 1:రేషన్ లేకపోవడంతో ఎక్సైజ్ అధికారులు కల్లు డిపోలకు తాళం వేశారు. నగరంలోని కంఠేశ్వర్, బైపాస్ రోడ్‌లో గల కల్లు డిపోలకు మధ్యాహ్నం సమయంలో ఎక్సైజ్ అధికారులు కల్లు డిపోలకు వెళ్లి సీజ్ చేశారు. గత సంవత్సరం కామారెడ్డి నుంచి రేషన్ తీసుకున్న కంఠేశ్వర్, బైపాస్ రోడ్డులో గల కల్లు డిపోలకు ఈ సంవత్సరం కామారెడ్డికి సంబంధించిన రేషన్ ఇవ్వకపోవడంతో నిబంధనల ప్రకారం కల్లు డిపోను సీజ్ చేశారు. సోమవారం రాత్రి నోటీసులు ఇచ్చిన ఎక్సైజ్ అధికారులు మంగళవారం మధ్యాహ్నం సమయంలో కల్లు డిపోలను సీజ్ చేశారు. రేషన్ ఇచ్చేంతవరకు కల్లు డిపోలు మూసి ఉంటాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

రుద్రూరు, అక్టోబరు 1 : ఓ మహిళ అదృశ్యమైన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సాయన్న తెలిపిన వివరాల ప్రకారం... రుద్రూరు మండలం అంబం గల్లీకి చెందిన లిఖిత (30)అనే మహిళ వృత్తిరీత్యా కూలి పని చేస్తూ ఉండేది.సెప్టెంబర్ 30న ఇంట్లో నుంచి ఉదయం 10గంటల సమయంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టూపక్కల, బంధువుల ఇండ్లలో అంతటా వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు.భర్త డి.ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

ద్విచక్ర వాహనం పట్టివేత

బోధన్‌రూరల్,అక్టోబరు 1: కొండల్‌వాడి ప్రాంతానికి చెందిన శరత్ అనే వ్యక్తి ద్విచక్రవాహనాన్ని దొంగలించిన వ్యక్తులను పట్టుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని బోధన్ పట్టణ సీఐ వెంకట్ నారాయణ తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని హైటెక్ బార్ వద్ద కొండల్‌వాడికి చెందిన శంకర్ తన ద్విచక్ర వాహనాన్ని సోమవారం పార్క్ చేసి ఉండగా చోరీకి గురైందని మంగళవారం ఫిర్యాదు చేశారన్నారు. సీసీ పుటేజీ ద్వారా అన్ని కోణాల్లో విచారణ చేపట్టి ద్విచక్ర వాహన దొంగతనానికి పాల్పడ్డ అబ్బు, గౌస్‌ను అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకోవడంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. వెంటనే వాహనాన్ని పట్టుకున్న పోలీసులను అభినందించారు.

మండల వ్యవసాయ అధికారి బదిలీ

రెంజల్,అక్టోబరు 1: మండల వ్యవసాయ అధికారిగా గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన లక్ష్మీకాంత్ రెడ్డి బోధన్ భూసార పరీక్ష కేంద్రంకు బదిలీ చేస్తూ జిల్లా వ్యవసాయ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఎడపల్లిలో విధులు నిర్వహిస్తున్న సిద్దిరామేశ్వర్ రెంజల్ ఇన్‌చార్జి వ్యవసాయ అధికారిగా నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడడంతో గురువారం మండల కేంద్రంలో ఇన్‌చార్జి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.


జుక్కల్‌లో పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 1: జుక్కల్ మండల కేంద్రంలోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గల పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల జరగనున్న దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయన్న విషయం పరిశీలించామని తెలిపారు. అనంతరం ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన తయారును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ
ఓటు నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం

మద్నూర్, అక్టోబరు 1: నాలుగు జిల్లాల్లో ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మద్నూర్ తహసీల్దార్ ముజీబ్ తెలిపారు. నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగ ర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆయా స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా రూపొందించేందుకు తాజాగా తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి షెడ్యూల్డ్ విడుదల చేయడంతో దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. నవంబర్ 6 వరకు దరఖాస్తుల ప్రక్రియ ముగుస్తుందని, ఎమ్మెల్సీ కోసం ఫారం-19, పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం ఫారం-18 పారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఇది వరకు ఓటు నమోదు చేసుకున్న వారు సైతం మరలా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

'ఎల్లారెడ్డి ఎమ్మెల్యేపై అనుచిత
వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు'

సదాశివనగర్, అక్టోబరు 1: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇర్షద్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇకపై నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గం ప్రజల సేవలకోసం మండల అధ్యక్షులతో పాటుగా మరో వ్యక్తికి పీఏగా ఉద్యోగం కల్పించి సొంత డబ్బులతో జీతభత్యాలు ఇస్తున్నాడని, వీరు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యైనా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడిగా చలామణి అవుతున్న సాయినేని సత్యంరావు నోరు జాగ్రత్తగా వాడాలని ఏఎంసీ ఛైర్మన్‌గా ఉండి గాంధారి మండలంలో ఒక్క రైతునన్న పట్టించుకున్న పాపన పోలేదన్నారు. ఇకనైనా ఆరోపణలు మాని నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

రైతుల సంక్షేమం గురించి
మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి, అక్టోబరు 1: రైతుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కుల టీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధారి మండలంలో టీఆర్ఎస్ నాయకు లు ధర్నా చేయడానికి నిరసనగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుల రుణమాఫీ ఏకకాలంలో చేస్తున్నామని మొదటి విడతలో లక్ష రూపాయలు, రెండో విడతలో 1.5 లక్షల రుణమాఫీ, మూడో విడతలలో రెండు లక్షల వరకు మాఫీ జరుగుతుందని టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేదని రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి, మాజీ జడ్పీటీసీ సామెల్ పాల్గొన్నారు.

ఎర్రపహాడ్‌లో పశువైద్య శిబిరం

తాడ్వాయి, అక్టోబరు 1: మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రాజేశ్వర్ మంగళవారం తెలిపారు. గ్రామంలో పీవీఎస్ఆర్ పశువైద్య విశ్వవిద్యాలయం, పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు మాస్ ఎంబ్రియా ట్రాన్స్ఫర్ టెక్నాలజీ పద్ధతిలో గర్భకోశంలోకి అధిక పాలను ఉత్పత్తి చేసే సాహివాల్ జాతి యొక్క పిండాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ పద్ధతితో తక్కువ పాలిచ్చే దేశీయ ఆవులు ఇతర సంకర జాతీ పశువులు మంచి నాణ్యమైన దూడలను పొందవచ్చునని అన్నారు. దింతో అధిక పాల దిగుబడి పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాం చంద్రారెడ్డి, రమేష్, రవి, కిరణ్, శ్రావిక, పోచయ్య, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.


పశువైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పలు పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు


కాటేపల్లి పాఠశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు


గిరిజన గురుకుల పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు


బీర్కూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థినులు బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 1: పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు తమ ఇంట్లో నుంచి అటవీ ప్రాంతం నుంచి సేకరించిన పూలతో బతుకమ్మలు తయారు చేశారు. బతుకమ్మలను తయారు చేసిన అనంతరం పాఠశాల మైదానంలో ఉంచి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటం ఆడారు. ఇంకా కొన్ని పాఠశాలలో డీజే పాటలకు అనుగుణంగా కోలాటం ఆడుతూ బతుకమ్మ సంబరాలలో పాలు పంచుకున్నారు. అనంతరం పాఠశాల సమీపంలో ఉన్న చెరువుల లో నిమజ్జనం చేశారు. బతుకమ్మ సంబరాలతో ఆయా పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ఎల్లారెడ్డి: బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ మంగళవారం ఆట, పాటలతో గిరిజన బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో సందడిగా మారింది. సాంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన విద్యార్థినులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడి, పాడి కనువిందు చేశారు. వారి అడుగుల్లో పాదం కలిపి పాటల్లో పదం కలిపి ఉపాధ్యాయులు విద్యార్థులు మరింత ఉత్సాహాన్ని ఇచ్చారు. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాల్లో ఒకటని తెలంగాణ వ్యాప్తంగా జరుపుకునే పెద్ద పండుగ అని అన్నారు. దసరా సెలవులు ప్రారంభం కానున్న దృష్ట్యా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాడ సావిత్రి, వైస్ ప్రిన్సిపాల్ ప్రమీల, ఉపాధ్యాయురాలు దేవిక, పుష్ప, అనురాధ పాల్గొన్నారు.

మద్నూర్: ఉమ్మడి, మద్నూర్ మండలంలోని ఆయా విద్యా సంస్థల్లో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ఆవరణలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం దసరా, బతుకమ్మ సెలవులు ప్రకటించడంతో ముందస్తుగానే విద్యా సంస్థల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

బతుకమ్మను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలి: ఎంఈవో రాజగంగారెడ్డి

భిక్కనూరు: విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుపుకోవాలని భిక్కనూరు ఎంఈవో రాజగంగారెడ్డి అన్నారు. మంగళవారం భిక్కనూరు మండలకేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గునుగు, తంగేడుతో పాటుగా తీరొక్కపూలను సేకరించి తీసుకురాగా ఉపాధ్యాయులు, విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి పాఠశాలల ఆవరణలో పెట్టి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ మేరకు ఎంఈవో మాట్లాడుతూ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీజీ హెచ్ఎం శ్రీనాథ్ పాల్గొన్నారు.

బీర్కూర్: మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచారు.

నసురుల్లాబాద్: నసురుల్లాబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుణగేరి హన్మాండ్లు, ఉపాధ్యాయులు రుక్మిణి, అనూష, పుష్పలత, రూప, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు విద్యార్థి ఎంపిక

భిక్కనూరు, అక్టోబరు 1: భిక్కనూరు మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థి డి.అకుల్ ఆర్చరి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రేణుకుమార్, ప్రిన్సిపాల్ అశోక్‌యాదవ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమకొండ గడిలో కోచ్ ప్రతాప్‌దాస్ ఆధ్వర్యంలో విద్యార్థి అకుల్ ఆర్చరీలో శిక్షణ పొందుతున్నాడని, సోమవారం నిజామాబాద్‌లోని రాజారాం స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆర్చరీ అండర్-14 విభాగంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. రాష్ట్రస్థాయిలో సైతం మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరును తీసుకురావాలన్నారు. ఈ మేరకు అకుల్‌ను సన్మానించి, కోచ్ ప్రతాప్‌దాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అకుల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

క్రికెట్ విభాగంలో..

మండలకేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలకు చెందిన మణిదీప్ ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ విజయ్‌భాస్కర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయిలో జరిగిన ఈ క్రికెట్ పోటీల్లో మణిదీప్ మంచి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్రస్థాయిలో సైతం మంచి ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.

క్రీడలతో మానసికోల్లాసం

మాచారెడ్డి, అక్టోబరు 1: క్రీడలతో మానసికోల్లాసం పెరుగు తుందని డీపీవో శ్రీనివాస్, సెక్షన్ కన్వీనర్ భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మాచారెడ్డి మండలం లోని సోమరిపేట ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి అండర్-14, అండర్ 17 బాల బాలికల కబడ్డీ జిల్లాస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని, చదువుతో పాటుగా క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలన్నారు. ఈ కబడ్డీ పోటీలకు జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన జట్లు పోటీ పడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపిబాబు, ఎంఈవో దేవేందర్ రావు, కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటచారీ, హెచ్ఎం రాజేశ్వర్‌రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను గుర్తించాలి


మాట్లాడుతున్న ఎంపీడీవో సాజిద్ అలీ

తాడ్వాయి, అక్టోబరు 1: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను గుర్తించాలని మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది అలాగే సెక్రటరీలతో మండల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే వివిధ పనులను గుర్తించాలన్నారు. గ్రామాల్లో కూలీలకు పని కల్పించే బాధ్యత ప్రతిఒక్కరి ఉందని గుర్తు చేశారు. అలాగే ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధిహామిపై గ్రామసభ నిర్వహించనున్నట్లు మండల అధికారి అన్నారు. ఇందులో గతస ంవత్సరం జరిగిన పనులపై చర్చించన్నుట్లు తెలిపారు.

షరుతులు లేకుండా రుణమాఫీ చేయాలి

● అంతంపల్లి విండో మహాజన సభలో ఏకగ్రీవ తీర్మానం

భిక్కనూరు, అక్టోబరు 1: ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు ఎలాంటి షరుతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీని వెంటనే చేయాలని భిక్కనూరు మండలంలోని అంతంపల్లి విండో మహాజన సభ లో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మంగళవారం అంతంపల్లి విండో ఛైర్మన్ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన 59వ వార్షిక విండో మహాజన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విండో సీఈవో శ్రీనివాస్ విండో వార్షిక నివేదిక, అడిట్ రిపోర్ట్ నివేదికలను చదివి వినిపించారు. అనంతరం విండో ఛైర్మన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన విధంగా అన్నిరకాల వరికి బోనస్ రూ.500లు చెల్లించాలని, ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఈ మేరకు రైతు భరోసా పథకం కింద ప్రతీ రైతుకు ఎకరాకు రూ.15వేల చొప్పున నిధులు మంజూరు చేయాలని, విండోలో అప్పు ఉండి రెగ్యూలర్‌గా ఉన్నవారికి డివిడెంట్ పంపిణీ చేయాలని, అసైన్డ్ భూముల కు ఎకరాకు రూ.30వేలు కాకుండా పట్టా భూములకు ఇచ్చే విధంగా రుణాలు ఇవ్వాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో విండో ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, విండో మాజీ ఛైర్మన్‌లు కిషన్‌రావు, భూంరెడ్డి,విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.


బంగారు బతకాన్ని అందుకుంటున్న విద్యార్థిని సింధూ

రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

● బంగారు పతకాన్ని సాధించిన
గిరిజన గురుకుల బాలిక ఎం.సింధూ

ఎల్లారెడ్డి, అక్టోబరు 1 : నిజామాబాద్ జిల్లా మంచిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజుల క్రితం జరిగిన ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ పోటీలలో ఎల్లారెడ్డి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎం.సింధూ బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ సావిత్రి తెలిపారు. అదే విధంగా అండర్-17 కేటగిరి హ్యాండ్‌బాల్ పోటీల్లో కూడా ఎం.స్పందన, ఎం.చిరుత, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పీఈటీ, పీడీలను ఉపాధ్యాయురాలు ప్రమీల, దేవిక, పుష్ప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

లింగంపేట, అక్టోబరు 1: లింగంపేట మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి ఉన్నత పాఠశాలలోని 184మంది విద్యార్థులకు కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. 184మందిలో 8 మందికి కంటి అద్దాలు పంపి ణీ చేశారు. ఒకరికి మెల్లికన్ను ఉన్నందున అతనిని హైదరాబాద్‌లోని సరోజిని దేవి కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు మాట్లాడుతూ కంటి చూపు తగ్గకుండా ఆకు కూరలు, గుడ్లు, క్యారట్ లాంటి వాటిని తినాలని ఆమె సూచించారు. గ్రామాల్లో వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో కంటి వైద్యుడు హరికిషన్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాజనర్సింహరెడ్డి, కార్యదర్శి హరి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషయ్య, ఆరోగ్య కేంద్రం సిబ్బంది రమేష్ ఉన్నారు.

డోంగ్లి పరిసరాలలో ఇసుక డంప్‌ల సీజ్

మద్నూర్, అక్టోబరు 1: డోంగ్లి మండలలో అక్రమంగా ఇసుక దందా కొన సాగుతూనే ఉంది. మంగళవారం డోంగ్లి మండలానికి పరిసరాలలో ఉన్న ఇసుక డంప్‌లను తహసీల్దార్ రేణుకా చౌహాన్ సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను ఈనెల 3న వేలం పాట ద్వారా విక్రయిస్తామని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మండలానికి ఆకస్మిక తనిఖీలో భాగంగా వచ్చినప్పుడు మొరం ట్రాక్టర్లను పట్టుకున్నారు. అనుమతులు లేకుండా తరలిస్తున్న మొరం ట్రాక్టర్లను సీజ్ చేసి మైనింగ్ అధికారులకు పంపినట్లు తెలిపారు.


ఇసుక డంప్‌లను సీజ్ చేసిన డోంగ్లి తహసీల్దార్

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

● మండల ప్రత్యేక అధికారి దయానంద్

నసురుల్లాబాద్, అక్టోబరు 1: పాఠశాలలో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సెంటర్‌లోని అంగన్‌వాడీ టీచర్లు విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి దయానంద్ అన్నారు. మంగళవారం నసురుల్లాబాద్ మండలంలోని దుర్కి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలతో పాటు ఉర్దూ మీడియం స్కూల్‌ను, అదేవిధంగా గ్రామంలోని అంగన్ వాడీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు సెంటర్‌కు తప్పకుండా వచ్చేలా చూడాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు. అదే విధంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేయాలని, అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని మురికి కాలువలు, వీధులను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయితీ సెక్రటరీ కవితకి ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి వెంట ఎంపీవో సూర్యకాంత్, ఉపాధిహామీ ఏపీవో సౌజన్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణి, అంగన్‌వాడీ టీచర్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.


దుర్కిలో అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేక అధికారి దయానంద్

తల్లిని హత్య చేసిన
తనయుడికి మూడేళ్ల జైలు శిక్ష

పెద్ద కొడప్‌గల్, అక్టోబరు 1: పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రానికి చెందిన ఒడ్డె నాగవ్వను 2021 సంవత్సరంలో ఆమె కొడుకు నర్సింహులు హత్య చేయగా ఈ కేసులో నర్సింహులకు 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 5 వేల రూపాయల జరిమానా విధిస్తూ కామారెడ్డి జిల్లా కోర్టు తీర్పు వెలువరించారు. పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రానికి చెందిన ఒడ్డె నాగవ్వ కుమారుడు నర్సింహులు ఏ పని చేయకుండా జులాయిగా తిరుగుతూ మద్యం కోసం తన తల్లిని డబ్బులు కావాలని డిమాండ్ చేయగా, నాగవ్వ డబ్బులు ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన నర్సింహులు ఆమెను కట్టెతో కొట్టడంతో గాయాలపాలై మరణించింది. అప్పటి ఎస్సై విజయ్‌కొండ కేసు నమోదు చేసి కోర్టుకు సరైన సాక్ష్యాధారాలను సమర్పించడంతో కోర్టు నర్సింహులకు 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు, 5 వేల రూపాయల జరిమానా విధించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి బిచ్కుంద సీఐ కృష్ణ, పెద్ద కొడప్‌గల్ ఎస్సై విజయ్‌కొండను జిల్లా ఎస్పీ సింధూశర్మ అభినందించారు.

కల్లు వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి



బాలరాజు (ఫైల్)

బీర్కూర్, అక్టోబరు 1: మండలంలోని దామరంచ గ్రామానికి చెందిన కనిగేరి బాలరాజు (53) అనే వ్యక్తి కల్లు వ్యాన్ ఢీ కొట్టిన ఘటనలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. దామరంచ గ్రామానికి చెందిన బాలరాజు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి తన స్నేహితుడు గంగారాంతో కలిసి గ్రామంలోని కల్లు దుకాణానికి వెళ్లాడు. ఇద్దరు కలిసి కల్లు తాగుతున్నారు. అదే సమయంలో కల్లు లోడ్‌తో వ్యాన్ వచ్చింది. వ్యాన్ డ్రైవర్ సురేష్ వాహనాన్ని అజాగ్రత్తగా నడిపి బాలరాజు, గంగారాంను ఢీకొట్టాడు. ఈ ఘటనలో గంగారాం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. బాలరాజుపై నుంచి వ్యాన్ వెళ్లడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాలరాజును వెంటనే బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించారు. అనంతరం వైద్యులు బాలరాజు పరిస్థితి విషమంగా ఉండటంతో నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి రిఫర్ చేశారు. వైద్యుల సలహా మేరకు బాలరాజును నిజామాబాద్‌కు తరలించి ఆసుపత్రిలో చేర్చారు. బాలరాజు చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు పిల్లలు, భార్య ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మాదిగలకే మార్కెట్ కమిటీ
ఛైర్మన్లుగా నియమించాలి

పెద్దకొడప్‌గల్, అక్టోబరు 1: కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు, మద్నూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్లుగా మాదిగ కులాల వారినే నియమించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రూసేగాం భూమయ్య కాంగ్రెస్ పెద్దలకు విన్నవించారు. కామారెడ్డి జిల్లాలోని భిక్కనూర్, మద్నూర్ మార్కెట్ కమిటీలు ఎస్సీలకు రిజర్వు అయినందున ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని మాదిగలకు మార్కెట్ కమిటీ నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా మాదిగల సంఖ్య అధికంగా ఉన్నందున తమకు ఈ పోస్టులు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి		బాన్సువాడ	
శాంతి	సరిపోదా శనివారం	మహేశ్వరి	దేవర
దర్శన్	ఏఆర్ఎమ్	వెంకటేశ్వర	సత్యం సుందరం
ప్రియా 35	మత్తు వదలరా-2		

చికెన్ ధరలు

రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190